# ఆశానిలయం

-చెన్నూరి రాంబాబు

ఏదో ఒకరోజు ఆ ఫోన్‌కాల్ వస్తుందని నాకు తెలుసు. అయితే అది అలా ఓ తెల్లవారుఝామున మాత్రం వస్తుందనుకోలేదు. నాన్న ఫోన్‌లో మాట్లాడిన మాటలు టెలిగ్రాంలోలాగా చాలా క్లుప్తంగా ఉన్నాయి.

"వెంకట్ చివరి క్షణాల్లో ఉన్నాడు. వెంటనే బయల్దేరు'' అంతకుమించి మాట్లాడలేదు ఆయన. టైం చూసాను. నాలుగు గంటలయింది. లక్ష్మిని లేపి విషయం చెప్పాను. మా కాలనీలోనే వుంటున్న మా కొలీగ్‌కు ఇవ్వమని లీవ్‌లెటరిచ్చి రెండుమూడురోజులకు సరిపడా బట్టలు సర్దుకుని బయల్దేరాను.

మా ఊరికి మొదటి బస్సు రెడీగా ఉంది. దీని తరువాత మళ్లా 10 గంటలదాకా బస్సులేదు. ఇది గుర్తు పెట్టుకునే నాన్న ఫోన్ చేసినట్లున్నాడు. బస్సు బయల్దేరగానే శీతాకాలపు గాలులు కిటికీలోంచి తాకుతున్నాయి.

ఇంకా చీకటిగానే వుంది బయటంతా. బస్సు చీకట్లను చీల్చుకుంటూ పోతోంది. నా మనస్సు వెంకట్ జ్ఞాపకాలను వెతకడం ప్రారంభించింది.

బాల్యంలో కలసి చదువుకున్న వాళ్లను పెద్దయిన తరువాత కూడా మర్చిపోలేం. అందులో ఒకే ఊరి వాళ్లయితే మరీనూ. ఈ రెండు విషయాలు నాకూ, వెంకట్‌కి వర్తిస్తాయి. అలా ఒకే ఊరివాళ్లమయిన మేము పదవ తరగతి వరకూ చదువుకున్నాం. మాది వ్యవసాయ కుటుంబమయితే వెంకట్‌వాళ్లది మగ్గం నేతతో మగ్గిపోయిన వెతల చేనేత కుటుంబం. అయితే వెంకట్‌కి చదువుమీదకన్నా చేనేత రాత మార్చాలన్న దానిమీదే ఎక్కువ ఆసక్తి ఉండేది. అంతే టెన్త్ తరువాత వాడు చదువు ఆపేసాడు. తన మగ్గంతోనే కుస్తీ పడుతూ ఉండేవాడు. ఎవరికోసం ఆగని కాలం నన్నో లెక్చరర్‌ని చేసింది. వెంకట్‌ని జీవితపు మగ్గంలో బతుకు అతుకుల్ని సరి చేసుకోవడమే సరిపోయేలా చేసింది. మమ్మల్నిద్దర్నీ స్థిరత్వానికి, అస్థిరత్వానికి ప్రతీకల్ని చేసింది. బతుకు పోరాటంలో ఉన్న ఇల్లు అమ్ముకుని పెళ్లితో ఒక ఇంటివాడయ్యాడు వెంకట్. పెళ్లితో ఇంటివాడినేకాదు, ఇంటి ఓనర్ని కూడా అయ్యాను నేను.

అడపాదడపా వూరు వెళ్లినప్పుడు మా బాల్యాన్ని నెమరువేసుకోవడం మా ఇద్దరికీ అలవాటు. అమ్మా నాన్నా అక్కడే ఉన్నా వెంకట్ గురించే నేను మా ఊరు వెడుతూ ఉండేవాడిని. వాడికేదయినా సాయం చేయాలని ఆరాటపడుతూ ఉండేవాడ్ని.

నాలుగు సంవత్సరాలక్రితం వాడు భీవండి వెళ్లాడు. అక్కడ చేనేతకు గిట్టుబాటుగా ఉందని వెళుతున్నానని చెప్పాడు. మొదటి రెండు సంవత్సరాలు బానే వున్నాడు. కొంచెం నిలదొక్కుకున్నాడు. ఇన్నాళ్టికి వాడి జీవితంలో వెలుగు కిరణాలు ప్రసరిస్తున్నాయని సంబరపడ్డాను. కానీ ఆ వెలుగు ఎక్కువకాలం నిలవలేదు. ఉన్నట్టుండి వాడి ఆరోగ్యం దెబ్బతినడం మొదలయింది. మనిషి చిక్కిపోయాడు. లోతుకుపోయిన కళ్లు, ఎడతెరిపి లేకుండా దగ్గు, అంతుపట్టని జ్వరం.. ఇవన్నీ కలసికట్టుగా చేసిన దాడితో వెంకట్ అలసిపోయాడు. అప్పుడు బయటపడింది ఓ నమ్మలేని నిజం. వెంకట్‌కు ఎయిడ్స్. ఎయిడ్స్ ఇలా వస్తుందని, అలా వస్తుందని, రాకుండా ఈ జాగ్రత్తలు తీసుకోవాలి అని శిక్షణా తరగతుల్లో నేర్చుకుని విద్యార్థులకు చెప్పే నేను నా దగ్గరి స్నేహితుడికే ఎయిడ్స్ సోకడం అన్న విషయాన్ని తట్టుకోలేకపోయాను.

ఆ రోజు నాకు బాగా గుర్తు. ఇద్దరం పొలం గట్టు మీద కూర్చున్నాం. వరి పైరు నుంచి వచ్చే చల్లటి గాలి సుతారంగా స్పర్శిస్తోంది ఇద్దర్నీ. కానీ మా ఇద్దరిలోనూ ఓ అశాంతి, సంఘర్షణ.

"క్షణం సుఖం కోసం చేసిన తప్పు నన్నూ, నా కుటుంబాన్ని ముంచుతుందనుకోలేదు ప్రసాద్'' అప్పటిదాకా గడ్డకట్టిన వాడి దుఃఖం ఆ క్షణంలో కరగడం మొదలయింది. వెంకట్ అలా చాలాసేపు వెక్కివెక్కి ఏడ్చాడు. స్వాంతనగా వెంకట్ చేతిని నా చేతిలోకి తీసుకుని ఓదార్పుగా నిమరడం తప్ప మరొకటి చేయలేకపోయాను.

అప్పట్నుంచీ ఇలాంటి ఒకరోజు వస్తుందని తెలుసుగానీ ఆ రోజు ఇంత త్వరగా వస్తుందనుకోలేదు. ప్రియమిత్రుడు ఆఖరి క్షణాల్లో ఉన్నాడన్న వాస్తవం కన్నీటి బొట్టయి చేతిమీద రాలింది. తడి స్పర్శకు ఈ లోకంలోకి వచ్చాను. కన్నీటి పొరలో ఊరంతా మసకమసకగా కన్పించింది. నీ దుఃఖం ఓ సామూహిక దుఃఖం అన్నట్లు వూరు ఓ విషాదపు ముసుగుని ధరించినట్లుగా అన్పించింది.

బస్సు దిగిన నన్ను ఓదార్పుగా భుజంమీద చెయ్యేసి తీసుకెళ్లాడు నాన్న. ఇంటికొచ్చే వరకూ మామధ్య మౌనం పరచుకుని ఉంది.

"ఎంటనే ఎల్లరా...ఆడు నీకోసమే ఉన్నాడు.''

అమ్మ మాటలతో ఈ లోకంలోకి వచ్చిన నేను సూట్‌కేసు ఇంట్లో పెట్టేసి జారిపోతున్న మనస్సుని చిక్కబట్టుకుని వెంకట్ దగ్గరకు వెళ్లాను.

దైన్యం నిండిన కళ్లతో, శూన్యపు మనసుతో వాకిట్లో నిలబడి వుంది సరోజ పదేళ్ల కొడుకుతో. లోపలకు వెళ్లాను. ఎముకల పోగులా ఉన్నాడు వెంకట్. బలహీనంగా నవ్వాడు. వాడి కళ్లల్లో కాస్త వెలుగు కన్పించింది. వెంకట్ చేతిని నిమిరాను. మాటలు కూడదీసుకోవడం కష్టమయింది నాకు.

"నీకేం కాదు'' నా గొంతు పూడుకుపోయింది.

"నన్ను మాట్లాడనీ ప్రసాద్. ఆ రోజే చెప్పాను. నా తప్పు నా కుటుంబాన్ని బలి తీసుకుందని. ఇప్పుడు ఎయిడ్స్ సరోజకు కూడా వచ్చింది. తను కూడా ఎక్కువకాలం బ్రతకదు.''

వెంకట్ శ్వాస ఎగబీలుస్తున్నాడు.

"ఏం సాధించకుండానే వెళ్లిపోతున్నా. నా కొడుక్కి అన్యాయం జరక్కుండా చూడగలవా? పెద్దయితే వాడు నన్ను తిట్టుకున్నాసరే వాడికో మంచి భవిష్యత్తు ఇవ్వు...'' తెరలు తెరలుగా వస్తున్న దుఃఖాన్ని ఆపుకుంటూ కళ్ళు మూసుకున్నాడు వెంకట్.

అంతే... మూసుకున్న ఆ కళ్ళు మళ్లీ తెరుచుకోలేదు. దుఃఖపు చితిమీద తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడు వెంకట్.

అప్పుడు తెలిసింది నాకు నేను ప్రాణంగా ప్రేమించే వూరు ఇంచుమించుగా వెంకట్ కుటుం

బాన్ని వెలేసింది. వాళ్లతోటి ఎలాంటి సంబంధాలు పెట్టుకోవద్దని మా నాన్నమీద వత్తిడి తెచ్చారు. వాళ్ల మాటకి తలొగ్గలేదని మా నాన్ననీ, అమ్మనీ దూరంగా ఉంచడం మొదలుపెట్టారు. ఎయిడ్స్ అంటువ్యాధి కాదని, ఎయిడ్స్ వచ్చినవాళ్లని ముట్టుకున్నా, వాళ్ళు తినే కంచం, గ్లాసు వాడినా ఎయిడ్స్ రాదని చెప్పినా నమ్మేవాళ్ళు లేరక్కడ.

***

ఈసారి మా ఊరొస్తే వెంకట్ జ్ఞాపకాలే తప్ప వెంకట్ కన్పించడు అనుకున్నాను. తిరుగు ప్రయాణానికి సిద్ధమయ్యాను.

"నాన్నా... అశోక్‌ను నాతో తీసుకువెళ్దామనుకుంటున్నాను."

"అదే మంచిది. ఇక్కడే ఉంటే వాడెందుకూ పనికిరాడు. బళ్ళో అందరూ ఏడిపిస్తుంటే భరించలేక స్కూలు మానేసాడు. కనీసం నువ్వయినా వాడ్ని అక్కడ బళ్లో చేర్పించు."

ఇది నాకింకొక షాక్. ఇక్కడంత జరుగుతున్నా దేనిమీద శ్రద్ధ చూపించకపోవడం, పట్టించుకోకపోవడం... నేను చేసిందొక క్షమించరాని నేరం అన్పించింది నాకు.

"మరి సరోజ..."

"ప్రస్తుతానికి మా దగ్గర వుంటుంది. నువ్వు అశోక్‌ను చేర్పించిన తరువాత అప్పుడు ఆలోచిద్దాం."

ఆయన ముందు తరం ప్రతినిధి. ఆయనకున్న ముందు చూపు నాకు లేకపోయింది.

వెంకట్ జ్ఞాపకాలను మోసుకుంటూ అశోక్‌ను వెంటతీసుకుని బయల్దేరాను.

***

"అశోక్‌ను ఏం చేద్దామనుకుంటున్నారు?" అక్కడకు వెళ్లిన తరువాత మొత్తం ఏం జరిగిందో ఎలా జరిగిందో చెప్పిన తరువాత లక్ష్మి వేసిన మొదటి ప్రశ్న అది.

"ఇక్కడే ఏదైనా స్కూల్లో చేర్పించాలి" సమాధానంగా అన్నాను.

"అంటే మనింట్లోనే వుంటాడా?"



"మరింకెక్కడ ఉంటాడు?" నా ఎదురు ప్రశ్న.

"ఆ పిల్లాడి తండ్రి ఎయిడ్స్ వచ్చి పోయాడంటే మన పిల్లలే కాదు, చుట్టు పక్కలవాళ్ళు ఏమనుకుంటారోనండీ" లక్ష్మి గొంతులో సందేహం నన్ను విస్మయపరిచింది. సాధారణంగా ఇలాంటివి పట్టించుకోని లక్ష్మి కూడా ఇలా మాట్లాడిందంటే ఎయిడ్స్ వ్యాధి అంటే ఎన్ని అపోహలున్నాయో అన్పించింది.

"మరేయితే ఏం చేద్దామంటావు?"

"ఇలాంటి పిల్లల కోసం ఏమయినా స్కూళ్ళున్నాయేమో కనుక్కుంటే..."

అప్పుడు చెప్పాను ఈ వ్యాధి సరోజకు కూడా వచ్చిందని.

"భార్యకు తోడుగా ఎయిడ్స్ ఉంచి కొన్నిరోజుల తరువాత రా అని తను మాత్రం వెళ్లిపోయాడన్నమాట."

లక్ష్మి బాధతో అందో, కోపంతో అందోగానీ అది మాత్రం నిజమేననిపించింది.

## ఆనందమానందమాయె


సంతోషం సగం బలం అంటారు. సంతోషంగా జీవించడం అంటే ఏమిటి? ఆ సంతోషం ఎక్కడ ఉంటుంది? మీరు సంతోషంగా జీవిస్తున్నారా? అంటూ 30దేశాల్లో ఇవే ప్రశ్నలు వేసి కొన్ని ఆసక్తికరమైన అంశాల్ని వెలుగులోకి తెచ్చిందో సంస్థ. ఇండియాకు ఈ సర్వేలో నాలుగో స్థానం దక్కింది. ఆస్ట్రేలియాలో అత్యధికశాతం మంది సంతోషంగా జీవిస్తున్నట్లు చెప్పారు. ఆ తర్వాత స్థానం అమెరికాకు దక్కింది. ఈజిప్ట్, ఇండియా కంటే ముందుంది.

## ఇదో రికార్డు



భారతదేశం దేనికి ప్రసిద్ధి? ఈ ప్రశ్నకు ఇప్పుడు కొత్త సమాధానం చెప్పుకోవచ్చు. ప్రపంచంలో ఏటా జరిగే రోడ్డు ప్రమాదాల్లో అత్యధికంగా 10శాతం భారతదేశంలోనే సంభవిస్తున్నాయి. గతఏడాది దాదాపు 90వేలమంది ఘోరమైన రోడ్డు ప్రమాదాల్లో అసువులు బాసారు. ఇప్పుడే ఈ పరిస్థితి ఇలా ఉంటే మెట్రోనగరాల్లో భారీగా కొనసాగుతున్న వాహనాల అమ్మకాలు చూస్తుంటే భవిష్యత్తులో రోడ్డు ప్రమాదాల పరిస్థితి ఏమేరకు ఉంటుందో ఊహించుకుంటుంటూనే చాలా భయంగా ఉంది కదా.

-శ్రీసాయిపల్లవి




వెంకట్ జ్ఞాపకాలు ఉక్కిరిబిక్కిరి చేస్తుండగా నిద్రలోకి జారుకున్నాను.

***

ఆ తర్వాత రోజు కాలేజీకి వెళ్లానేగానీ ఎవరితో మాట్లాడలేకపోయాను. అప్పటికే విషయం చాలామందికి తెలిసినట్లుంది. నీకు ఎయిడ్స్ ఫ్రెండ్ ఉన్నాడా అన్నట్లుగా చూపుల బాణాలు విసురుతున్నారు.

మిత్రుడు శ్యాంకి ఫోన్ చేసాను. ఆకాశవాణిలో పని చేస్తున్నాడు. కాస్త యినా ఆదుకోకపోతాడా అని విషయాన్ని క్లుప్తంగా చెప్పాను.

"వెంటనే బయల్దేరు" శ్యాం అన్న మాటలు నాకు అమృతపు జల్లులా అన్పించాయి. ఒక ఓదార్పు మాట మనిషికెంత ధైర్యాన్ని ఇస్తుందో అన్పించింది.

***

శ్యాం రూంలో లేకపోవడంతో రికార్డింగ్ స్టూడియోకి వెళ్లాను. అక్కడ ఎవరితోనో మాట్లాడుతూ కన్పించాడు.

"రా...రా నీకోసమే చూస్తున్నాను. వీరు ఫాదర్ రాజా. ఈయన స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్నారు. ప్రత్యేకంగా ఎయిడ్స్‌తో బాధపడుతున్న వాళ్లకోసం."

అప్పుడు చూసాను ఆయన వంక. పలకరింపుగా నవ్వాడా పెద్దాయన.

"ప్రసాద్ నీకు అభ్యంతరం లేకపోతే రేపు వీరి ఆఫీసుకు వెళ్దాం. ఏం ఫాదర్... రేపొచ్చి కలుస్తాం" అనుమతి కోసమన్నట్లు ఆగాడు శ్యాం.

"తప్పకుండా. మీ కోసం రేపు వెయిట్ చేస్తూ వుంటాం. గాడ్ బ్లెస్ యూ" శ్యాం దగ్గర్నుంచి సెలవు తీసుకుంటూ అన్నారు.

"థాంక్స్ శ్యాం. ఇప్పుడు నాక్కొంచెం రిలీఫ్‌గా ఉంది" తేలికపడిన మనస్సుతో అన్నాను.

"ఆపదలో మీ నేస్తం ఆకాశవాణి" నవ్వాడు శ్యాం.

"సరే రేపు పొద్దునే పదిగంటలకల్లా ఫాదర్ రాజా ఆఫీసుకు నువ్వు, నేను, లక్ష్మి, ఆ కుర్రాడు... పేరేమిటన్నావ్?" సగంలో ఆగాడు శ్యాం.

"అశోక్."

"ఆ...అశోక్... ఆ కుర్రాడ్ని కూడా తీసుకురా. అందరం వెళ్దాం సరేనా"

శ్యామ్‌కు బై చెప్పి ఆకాశవాణిలోంచి బయటపడ్డాను.

***

నా కష్టం లక్ష్మిక్కూడా అర్థమయింది. అశోక్‌ను మా అబ్బాయిలిద్దరికీ పరిచయంచేసి ఆ కుర్రాడిలోని బెరుకును, దుఃఖాన్ని పోగొట్టే ప్రయత్నం చేసింది. అనుకున్న సమయానికి అందరం ఫాదర్ రాజా ఆఫీసుకు చేరుకున్నాం. విశాలమైన కాంపౌండ్ అది. చుట్టూ ఏపుగా పెరిగిన చెట్లు వచ్చేవాళ్లకు ఆహ్వానం పలుకుతున్నట్లుగా తలలూపుతూ చల్లటి గాలిలో స్వాగతిస్తున్నాయి. అయితే కొంచెం ఊరికి దూరంగా ఉంది. కొంతమంది పిల్లలు ఆడుకుంటున్నారు. వాళ్లని ఆడిస్తున్న ఓ పెద్దావిడ మమ్మల్ని చూసి విష్ చేస్తున్నట్లుగా గాలిలో చేయూపింది.

"ఫాదర్ అక్కడున్నారు పద" శ్యాం ఆయన రూంకి దారి తీసాడు. మేము వెళ్లేటప్పటికి ఫాదర్ రాజా ఓ పాపని ఎత్తుకుని బతిమాలుతూ కన్పించారు. మమ్మల్ని చూడగానే సాదరంగా ఆహ్వానించారు. ఆ పాప ఆయన ఒళ్లోనే కూర్చుని వుంది. లక్ష్మిని, అశోక్‌ని పరిచయం చేసాడు శ్యాం.

అప్పుడు చెప్పారు రాజా.

"ఈ పాప నిన్నంతా నేను ఫోన్‌లో అయినా మాట్లాడలేదని పోట్లాడుతోంది. నైస్‌గర్ల్. పాప అమ్మానాన్నలిద్దరూ ఎయిడ్స్ విక్టమ్స్. ఈమధ్యే ఇద్దరూ దేవుడి దగ్గరకు వెళ్లిపోయారు. తనక్కూడా ఎయిడ్స్ ఉంది. ఈ పాపే కాదు, మీరు బయట చూసారుగా ఆడుకుంటున్న ఆ పిల్లల్ని. వాళ్లూ అంతే. వాళ్లందరికీ హెచ్‌ఐవి వ్యాధి ఉంది. వాళ్లందరి తల్లిదండ్రులూ ఎయిడ్స్‌తో పోయినవాళ్లే.

ఇలాంటి పిల్లల కోసం చిన్న స్కూల్ మొదలుపెట్టాం. వచ్చే అకడమిక్ ఇయర్‌లో వాళ్లని మామూలు స్కూల్‌లో చేర్పించాలని మా ప్రయత్నం.''

అందరం ఉలిక్కిపడ్డాం. వాళ్లల్లో ఎవరికీ ఎనిమిది సంవత్సరాలకు మించి లేవు. మా షాక్ ఫాదర్‌కు అర్థమయినట్టుంది.

"వీళ్లందరికీ పుట్టినప్పుడే తల్లిద్వారా హెచ్ఐవి సోకింది. వీళ్లకి సరైన డైట్ ఇవ్వడం, లెర్నింగ్ స్కిల్స్ నేర్పించడం చేస్తున్నాం. ఎలాగైనా వీళ్లని రెగ్యులర్ స్కూల్లో వేయాలన్నది మా తాపత్రయం'' గాఢంగా నిట్టూరుస్తూ అన్నారు రాజా.

"ఈ పసిపిల్లలకు తర్వాత తగ్గి నార్మల్ అవుతారా ఫాదర్?'' బాధగా అడిగింది లక్ష్మి.

"లేదమ్మా. ఈ పిల్లలు వాళ్ల టీనేజ్‌ని కూడా దాటకపోవచ్చు. దటీజ్ నాట్ ది క్వశ్చన్. వీళ్లు బతికినంతకాలం హాయిగా, అందరిలా నార్మల్‌గా ఉండాలి. ప్రభువు కోరుకునేదీ అదే'' నిశ్చలంగా అన్నారు ఫాదర్ రాజా.

"ఇటు వెళ్దాం రండి'' అంటూ మమ్మల్ని పక్కనేవున్న ఇంకో బిల్డింగ్‌కు తీసుకెళ్లారు. చాలా నీట్‌గా ఉంది ఆ బిల్డింగ్. కొంతమంది అక్కడున్న చెట్లనీడలో సైలెంట్‌గా కూర్చుని ఉన్నారు. లోపలికి వెళ్లాం. అక్కడో 50-60 మంది ఉంటారేమో. వారిలో కొంతమంది పడుకుని ఉన్నారు. ఇంకొంతమంది సన్నగా మూలుగుతూ ఉంటే పక్కనున్నవాళ్ళు ఓదారుస్తున్నారు. మరికొంతమంది తల పట్టుకుని మంచాల్లో కూర్చున్నారు. వీళ్లందరి దుఃఖాన్ని తనలో దాచుకున్నట్లు పాలరాతి గచ్చు చల్లగా పాదాలను తాకుతోంది. బతుకు సమరంలో బక్క చిక్కిన ఆ శరీరాలు అలసిసొలసి ఉన్నాయి. అందరిలోనూ దుఃఖం ఘనీభవించి ఉంది.

"వీళ్లందరూ ఎయిడ్స్ బాగా ముదిరిన దశలో వున్నారు. వీళ్లల్లో చాలా మంది టిబిలాంటి వ్యాధులతో బాధపడుతున్నారు. వీళ్ళు ఎప్పుడైనా మన ప్రపంచం నుంచి నిష్క్రమించవచ్చు. వీళ్లల్లో బతకాలన్న కోరిక కూడా చచ్చిపోతోంది. ఎప్పుడూ ఏదో ఒక వ్యాధితో బాధపడుతూ ఉంటారు. కొంచెం ఆరోగ్యం బాగున్నప్పుడు వాళ్ల ఇళ్లకు వెళ్లినా చుట్టుపక్కలవాళ్ళు అనే మాటలు తట్టుకోలేక మళ్లీ ఇక్కడకు వచ్చేస్తారు. అందుకే హెచ్ఐవి ఇన్‌ఫెక్షన్ ఉన్నవాళ్ళు మానసికంగా ధైర్యంగా ఉండాలి. అలాగే వాళ్ళు పుష్టికరమైన ఆహారం తీసుకోవాలి'' మాకు అక్కడున్న ఆ పేషెంట్ల గురించి వివరించి అందర్నీ పలకరించి వచ్చారు రాజా.

వాళ్లల్లో చాలామంది ఆయనకు దణ్ణాలు పెడుతున్నారు. ఎయిడ్స్ వచ్చినవాళ్ల జీవితం ఇంత నరకంగా ఉంటుందా? నన్ను అపరాధ భావన దహించివేస్తోంది. పాపం వెంకట్ ఎంత బాధపడి ఉంటాడో! శారీరకంగాకన్నా మానసికంగా ఎంత వేదన అనుభవించి ఉంటాడో? దగ్గర మిత్రుడ్ని అయ్యుండి ఎంతో దూరంగా ఉండిపోయాను. అప్రయత్నంగా ఒక కన్నీటి చుక్క రాలింది. లక్ష్మి వంక చూసాను. తను కూడా చెమ్మగిల్లిన కళ్లను తుడుచుకుంటోంది. మా పరిస్థితి గమనించినట్లున్నారు ఫాదర్ రాజా.

"రండి మా రూంకి వెళ్దాం'' అంటూ దారితీసారు.

"ఇప్పుడు చెప్పండి.. ఈ బాబుని మీరు మా దగ్గర ఉంచొచ్చు. కావాలంటే వాళ్ల మదర్‌ని కూడా ఉంచొచ్చు'' ఒక్కక్షణం మా స్పందన కోసం ఆగారు.

"లేదు ఫాదర్. ఈ బాబు మాతోనే వుంటాడు. మేమే చదివించుకుంటాం'' అశ్రునయనాలతో అంది లక్ష్మి.

"ఫాదర్! అశోక్ వాళ్లమ్మ కూడా ఎయిడ్స్‌తోనే బాధపడుతోంది. తనని ఇక్కడే చేర్పించే ప్రయత్నం చేస్తాను'' దృఢంగా అన్నాడు.

"తప్పకుండా ఇంతమందిని ఇక్కడ చూసినప్పుడు తన ఆలోచనల్లో మార్పు వస్తుంది. ఈ పిల్లలకి సేవ కూడా చేయవచ్చు. బాబూ! పెద్దయితే నువ్వేమవుతావు'' ఫాదర్ రాజా అశోక్‌ని లాలనగా అడిగారు.

"డాక్టర్‌ని అయితా సార్. మా నాన్న చచ్చిపోయే ముందు పెద్దయితే నువ్వు డాక్టరవు చిన్నా. నాలా బాధపడేటోళ్లకు మందు కనిపెట్టాల అని అడిగాడు'' ఆ మాటల్లోంచే అశోక్‌లో దుఃఖం పొంగి పొరలి వచ్చింది. తండ్రి గుర్తుకువచ్చి వెక్కివెక్కి ఏడుస్తున్నాడు.

"పదమ్మా! ఇంట్లో అన్నావాళ్లున్నారు. వాళ్లతోటి ఆడుకుందువుగానీ. వాళ్లతోటే వాళ్ల స్కూల్‌కు వెళ్దువుగానీ'' తల నిమురుతూ అశోక్‌ని దగ్గరకు తీసుకుంది లక్ష్మి.

ఇంతమంది ఎయిడ్స్‌తో బాధపడుతున్న వాళ్లని చూసిన తరువాత తనలోని భయాలూ, ఆందోళనలు, అపోహలు కారుమబ్బుల్లా తొలగిపోయాయి. వర్షం వెలిసిన ఆకాశంలా స్వచ్ఛంగా, నిర్మలంగా కన్పిస్తోంది లక్ష్మి ఇప్పుడు.

ఫాదర్‌కు కృతజ్ఞతలు చెప్పి బయటకొచ్చాం. అప్పుడు చూసాను ఆ సంస్థ పేరు ఆశా నిలయం. ఆ క్షణంలో రేపటి ఆశల సౌధానికి పునాది ఇలాంటి అశోక్‌లే అన్పించింది.

★

## ఏం సీను బాసూ!



కొంతమంది హీరోయిన్స్‌కి కొన్ని సీన్స్ ప్రత్యేకంగా ఉంటాయి. 'జిస్మ్' చిత్రంతో బికినీతో గుండెల్ని పిండిచేసిన బిపాషాబసు మళ్లీ అలాంటి తరహా పాత్రలకే సై అంటున్నట్టుంది. స్విమ్‌సూట్‌లో బొద్దు గుమ్మలా అందాల విందు చేస్తే కుర్రకారు డంగైపోవాల్సిందే కదా! జాన్‌మాథ్యూ మదన్ కొత్తచిత్రం షికార్‌లో కన్పించిన ఈ బెంగాలీ రసగుల్లా ఇప్పుడు మళ్ళీ పట్టాయా చిత్రంలో కుర్రకారుకి ఛాలెంజ్ విసిరే పాత్రలో కన్పించనుంది. ఇక్కడ మాత్రం షాహిద్‌కపూర్ తోడుగా కన్పిస్తాడు. ఇలాంటి సీన్లు ఉంటే సినిమా 'సీన్' మారక ఎలా ఉంటుంది చెప్పండి?

